
Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
## రాయలసీమ జిల్లాలు
శుక్రవారం | 21 జూన్ 2024 | పేజీలు 8

## కేంద్రకరువు బృందంకు వినతిపత్రం సమర్పించిన అనంతపురం ఎంపీ



అనంతపురం క్రైం (సూర్య వాస్తవం) :కేంద్ర కరువు బృందం అధికారులతో గురు వారము నాడు అనంత పురం పార్లమెంట్ సభ్యులు సమావేశమై య్యారు. ఈరబీ సిజన్‌లో అనంతపురం జిల్లాలో రైతులు దాదాపు 250 కోట్ల రూపాయలు వ్యవసాయంలో పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని అధికారులకు వివరించి, పంట నష్టపోయిన రైతులకు 140 కోట్ల రూపాయలు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని వినతిపత్రం అందజేశారు.



## నెల రోజుల్లో ఏపీ మహిళలకు ఉచిత ప్రయాణం?

**అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి:** ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంపై ఏపీ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిఈరోజు కీలక ప్రకటన చేశారు. వచ్చే నెల రోజుల్లోనే ఈ పథకం అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ పథకం కోసం వచ్చే 15 రోజుల్లో కమిటీ వేస్తామని తెలిపారు. అలాగే పథకం అమలు తీరుపై రెండు పక్క రాష్ట్రా ల్లో పర్యటించి అధ్యయనం చేస్తామని వివరించారు.

## ముత్యపు కవచంలో మురిపించిన మలయప్ప

**తిరుమల, సూర్య వాస్తవం:** తిరుమల శ్రీవారి జ్యేష్ఠాభిషేకంలో భాగంగా రెండో రోజు గురువారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారు ముత్యపు కవచం ధరించి నాలుగు మాడ వీధులలో విహరిస్తూ భక్తులను మురిపించారు. అంతకు ముందు ఉదయం 6.30 గంటలకు శ్రీ మలయప్పస్వామివారు ఉభయనాంచారులతో కలిసి శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారానికి వేంచేపు చేశారు. ఉదయం 8 గంటలకు ఆలయ అర్చకులు మరియు వేదపారాయణదారులు శాస్త్రోక్తంగా మహాశాంతి హెూమం నిర్వహించారు. అనంతరం ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీ మలయప్ప స్వామివారికి, దేవేరులకు అభిదేయక అభిషేకాన్ని కన్నులపండుగగా చేపట్టారు.సాయంత్రం శ్రీ మలయప్పస్వామివారికి ముత్యపు కవచ సమర్పణ వేడుకగా జరిగింది. అనంతరం సహస్రదీపాలంకార సేవలో స్వామి ముత్యపు కవచంలో భక్తులను అనుగ్రహించారు. కాగా సంవత్సరంలో ఒకమారు మాత్రమే ముత్యపు కవచాన్ని ధరించిన స్వామివారి ముగ్ధమనోహర రూపాన్ని చూసి భక్తులు తన్మయత్వం చెందారు.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



## నాటి కడప ఎస్పీ.. నేటి పోలీస్ బాస్



**కడప బ్యూరో సూర్య వాస్తవం:**నాటి కడప ఎస్పీ.. నేటి పోలీస్ బాస్ ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర నూతన డీజీపీగా సీహెచ్ ద్వారకా తిరుమలరావు నియమించింది. ప్రస్తుతం ఏపీఎస్ఆర్టీసీ ఎండీగా ఉన్న తిరుమలరావును కో- ఆర్డినేషన్ విభాగం డీజీపీగా నియమించారు. హెచ్‌ఓపీఎఫ్ (పోలీసు దళాల అధిపతి)గా ప్రభుత్వం పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు బుధవారం రాత్రి సీఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్ జారీచేశారు. ద్వారకా తిరుమలరావు 1989 బ్యాచ్ ఐపీఎస్ అధికారికాగా ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఐపీఎస్ అధికారుల సీనియార్టీ లిస్ట్‌లో టాప్‌లో ఉన్నారు.ద్వారకా తిరుమలరావు గుంటూరు వాసి కాగా దేవాపురంలో సామాన్య కుటుంబంలో జన్మించారు. తండ్రి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ విభాగంలో అధికారి కాగా ఆయనకు తిరుమలరావు సహా ఇద్దరు కుమారులు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. తిరుమలరావు ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించారు. కృష్ణ నగర్‌లోని మున్సిపల్ స్కూల్లో ఐదో తరగతి వరకు చదువుకున్నారు. ఆ తర్వాత గుంటూరు లక్ష్మీపురంలోని పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్‌లో పదో తరగతి వరకు చదివారు. సెంట్రల్ యూనివర్సిటీలో మేథ్స్‌లో గోల్డ్‌మెడల్ అందుకున్నారు. తిరుమలరావు కొంతకాలం గుంటూరు టీజేపీస్ కళాశాలలో మేథమేటిక్స్ లెక్చరర్‌గా పని చేశారు. తిరుమలరావు 1989లో ఆయన ఐపీఎస్‌రకు ఎంపికయ్యారు. ఆయన భార్య వైద్య విభాగంలో ప్రొఫెసర్ కాగా వారికి ఇద్దరు మిగతా 2లో

## మాపై వచ్చే అసత్య ప్రచారాలు నమ్మొద్దు
### - కడప ఎమ్మెల్యే

**కడప బ్యూరో సూర్య వాస్తవం:** కడప రాజారెడ్డి వీధి సమీపంలోని పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న పోలీస్ డిపార్ట్మెంట్ స్థలంలో మీకు 4, మాకు 4 రూములు అని వైసీపీ, టీడీపీ నాయకులు పంచుకున్నట్లు వచ్చిన వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే మాధవిరెడ్డి, జిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. అక్రమంగా లీజు పొందడమే కాకుండా టౌన్ ప్లానింగ్ విభాగం తో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన ఆ భవనాలపై చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు.




## పార్టీలో ఉంటూ విమర్శలు తగదు : టీడీపీ

**పోరుమామిళ్ల సూర్య వాస్తవం:** బుధవారం నరసాపురం మండల కేంద్రంలో కర్నాటి వెంకటరెడ్డి కొంతమంది ఆయన అనుచరులు మాట్లాడిన మాటలు పూర్తి అర్థరహితమైన వని తప్పుపట్టారు. కాశినాయన పోరుమామిళ్ల తెలుగుదేశం పార్టీ నాయకులు పోరుమా మిళ్ల మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పార్టీలో ఉంటూ పార్టీ నాయకుల పైన పార్టీ విధానాల పైన విమర్శలు తీసుకొని రావడం మంచిది కాదని హితవు పలికారు. వెంకట్ రెడ్డి ఇంట్లో కూర్చుని స్క్రిప్ట్ రాసి కొంతమంది చేత మాట్లాడించడం తప్పుడు చర్యగా అభివర్ణించారు. పోరుమామిళ్ల కాశినాయన కలిసిపాడు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుల పేర్లను చెబుతూ వారిని విమర్శించడం, మీచరిత్ర బయటపెడతామంటూ, చోట మోటా నాయకులు ఉంటూ విమర్శించడం, పార్టీకి అహర్నిశలు కృషి చేసిన వారిపైన బురదలడం మంచి పద్ధతి కాదన్నారు. నియోజకవర్గంలో ఎవరు పార్టీకోసం పనిచేశారనే మిగతా 2లో



## వైఎస్ఆర్ విగ్రహాన్ని తొలగించవద్దు : తులసిరెడ్డి

**కడప బ్యూరో సూర్య వాస్తవం:** యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రాంగణం నుంచి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని కొందరు టీడీపీ నాయకులు తొలగించాలని వైస్ ఛాన్సలర్‌కు వినతిపత్రం అందించడం శోచనీయమని తులసిరెడ్డి అన్నారు. వైఎస్ఆర్ యోగివేమన విశ్వవిద్యాలయ వ్యవస్థాపకుడని, దాదాపు 16 ఏళ్ల నుంచి ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించబడి ఉందన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ వంటి పథకాలు అమలు సేవలు అమోఘమన్నారు. అలాంటి నాయకుని విగ్రహాన్ని తొలగించడం సబబు కాదని ఆయన పేర్కొన్నారు.



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
శుక్రవారం
21 జూన్ 2024

## పవన్ కళ్యాణ్‌ని కలసిన ముక్కా రూపానందరెడ్డీ



రాజంపేట డివిజన్ ప్రతినిధి సూర్య వాస్తవం:ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ని కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన రైల్వే కోడూరు టిడిపి ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి అనంతరం పవన్ కళ్యాణ్‌తో వారికి కేటాయించిన పంచాతిరాజ్, గ్రామీణఅభివృద్ధి నీటి సరఫరా, పర్యావరణ, అటవీశాఖ మరియు సైన్స్ టెక్నాలజీ శాఖల గురించి చర్చించి, రైల్వే కోడూరు అభివృద్ధి కి అన్ని విధాలుగా సహకరిస్తానని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారన్నారు.

## చట్టం దృష్టిలో అందరూ సమానమే



కడప సూర్య వాస్తవం: జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కడప మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, కడప ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ సహకారం తో స్థానిక కడప ప్రెస్ క్లబ్ నందు జిల్లా లో ఉన్న హిజ్రాలు/ట్రాంజెండర్లకు ఆరోగ్య అవగాహనా మరియు రక్త పరిక్షలు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎస్. బాబా ఫక్రుద్దీన్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు , అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారి యస్. రవిబాబు, ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ, కడప వారు మాట్లాడుతూ ఈ మాసము ట్రాంజెండర్లు గర్వించే నెలగ గుర్తించి పండుగా లాగా చేసుకోవడం సమాజం లో అందరిన్ని సమానంగా ఉండాలని ప్రతిఒక్కరిని కలుపుకోవాలని మరియు న్యాయ సంభందిత సుచనులు, సలహాలు ట్రాంజెండర్ల హక్కులు మరియు విధులు వివరంగా చెప్పడం జరిగింది, ఎటువంటి న్యాయ సంబందమైన వాజ్యాలు కొరకు ఉచిత న్యాయ సేవ సలహా కేంద్రాన్ని సంప్రదిన్చాలని కోరడమైనది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు మరియు స్వచ్ఛంద సంస్థలు. ప్రజాప్రతినిధులు పాజిటివ్ నెట్వర్క్, (హిజ్రాస్) పాల్గున్నారు మరియు డిస్టిక్ సూపర్వైజర్, విజయవంతం చేయడం జరిగింది.

## బస్టాండ్ వద్ద మెరుగైన పరిశుభ్రత చర్యలు




కడప సూర్య వాస్తవం: ఆర్టీసీ బస్టాండ్‌లో పరిశుభ్రత ప్రమాణాలను పెంపొందించేందుకు చురుకైన చొరవతో, పారిశుద్ధ్య ఏర్పాట్లను గణనీయంగా అప్‌గ్రేడ్ చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. గుల్ఫోర్ మెషీన్లు, జేసీబీలు, ట్రాక్టర్లు మరియు జెట్టింగ్ మెషిన్‌తో సహా ప్రత్యేక పరికరాల విస్తరణతో పాటు మలేరియా కార్మికుల మద్దతుతో సౌత్ జోన్ శానిటరీ వర్కర్ల సమిష్టి కృషిని ఇటీవలి కార్యక్రమం జరిగింది.మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ యొక్క అప్రమత్తమైన పర్యవేక్షణలో, ఈ ప్రయత్నాలు గతంలో అపరిశుభ్రమైన పరిస్థితులను పరిశుభ్రత మరియు సమర్థత యొక్క నమూనాగా మార్చడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ప్రమేయం ఉన్న అందరి సహకార ప్రయత్నాలు బస్టాండ్ ఇప్పుడు కఠినమైన పారిశుద్ధ్య ప్రోటోకాల్‌లకు కట్టుబడి ఉందని నిర్ధారిస్తుంది, ఇది ప్రయాణికులు మరియు సందర్శకులందరికీ సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడానికి లక్ష్యం పని చేస్తున్నము.

## మేడా విజయ శేఖర్ రెడ్డికి సమస్యను తెలిపిన మహిళలు

నందలూరు సూర్య వాస్తవం : పలుమార్లు ఆఫీసుల చుట్టూ తిరిగిన ఉపయోగం లేదు అని మహిళల ఆవేదనలివారం నుండి వీధి లైట్లు వెలగకపోవడంతో ఇబ్బందులు ఎదురుకుంటున్న ప్రజలులిపాటూరు గ్రామము ఎస్టీ కాలనీలో గత వారం నుండి విద్యుత్ సరఫరా లేదు అని మహిళలు తెదేపా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి కి తెలియజేశారు.పాటూరు ఖాదర్ భాష ని మర్యాదపూర్వంగా కలిసి తీరిగి వెళుతున్న సమయంలో పాటూరు ఎస్టీ కాలనీ మహిళలు వారికి గత వారం నుండి విద్యుత్ సమస్య ఉంది అని మేడా విజయ శేఖర్ రెడ్డి ని తెలియజేశారు.వెంటనే అయిన స్పందించి విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి తక్షిణమే విద్యుత్ సరఫరా కి సంబంధించిన సమస్యను పరిష్కరించాలి అని కోరారులిఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్,తెలుగుదేశం నాయకులు ఖాదర్ భాష.తోట శ్రీను,సుబ్బరాయుడు, షేక్ మౌల,పఠాన్ మహర ఖాన్,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యాన పంటలకు ఉపాధిహామీ అనుసంధానంపై జనసేన నాయకుల హర్షం



నార్పల సూర్య వాస్తవం: జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి తో పాటు పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ రూరల్ వాటర్ సప్లై శాఖా, అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ డెవలప్మెంట్ శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అధినేతకు నార్పల జనసేన నాయకులు శుభాకాంక్షలు తెలిపారు . మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ మాట్లాడుతూ బాధ్యతలు చేపట్టిన వెంటనే గతం లో ఎన్నికల ప్రచారంలో రైతులకు ఇచ్చిన హామీ ల లో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఉద్యాన పంటలకు అనుసంధానం చేసి దస్త్రంపై తొలి సంతకం చేయడం ఆనందాన్ని కల్గించిందన్నారు.గతం లో అప్పుల భారంతో ఆత్మహత్య చేసుకొని మరణించిన కౌలు రైతుల కుటుంబాలకు తన సొంత డబ్బులతో ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున అందించి మేమున్నామంటూ భరోసాను కలిపించారాన్నరు. ఇప్పుడు ఉద్యాన పంటలకు ఉపాధిహామీ పథకాన్ని అనుసంధానం చేయడంతో రైతులు, వ్యవసాయ రంగం పట్ల తనకున్న చిత్తశుద్ధిని మరొక్కసారి నిరూపించుకున్నారని కార్యకర్తలు , రైతులు హర్షవ్యక్తం చేశారు. ఉద్యాన పంటలు పండించే రైతులకు పెట్టుబడి వ్యయం తో పాటు కూలీల కొరత తగ్గడం వల్ల ఎక్కువ మంది ఉద్యాన పంటలను సాగు చేయడానికి ఆసక్తిని చుపిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తుపాకుల భాస్కర్, పొన్నతోట రామయ్య ,షైక్ రహంతుల్లా , వినోదం నారాయణ స్వామి , ఉట్టి నరసింహులు , లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాటి కడప ఎస్పీ.. నేటి పోలీస్ బాస్..

(మొదటి పేజీ తరువాయి) కుమార్తెలు.ఉమ్మడి రాష్ట్రంలో తొలుత ద్వారకా తిరుమలరావు కర్నూలు ఏఎస్పీగా అలాగే కామారెడ్డి, ధర్మవరం ఏఎస్పీగా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం నిజామాబాద్ జిల్లా ఆపరేషన్స్ విభాగం అదనపు ఎస్పీగా అనంతపురం, కడప, మెదక్ జిల్లాలకు పూర్తిస్థాయి ఎస్పీగా ఆయన విధులు నిర్వర్తించారు. అనంతపురం, హైదరాబాద్ రేంజ్‌లతో పాటు ఎస్ఐబీలో డీఐజీగా బాధ్యతలు తీసుకున్నారు. తిరుమలరావు చెన్నై సీబీఐలో కూడా విధులు నిర్వహించారు. ఆక్టోపస్, కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ విభాగాల్లో ఐజీగా కీలకమైన బాధ్యతల్లో కూడా పనిచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ పోలీసు కమిషనర్‌గా రాష్ట్ర విభజన తర్వాత విజయవాడ నగర పోలీసు కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత 2021 జూన్ నుంచి ఆర్టీసీ ఎండీగా ఉన్నారు. ఇప్పుడు సీనియార్టీ ప్రకారం డీజీపీగా నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సమయంలో అప్పటి డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డిని ఎన్నికల సంఘం తొలగించిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో హరీశ్‌కుమార్ గుప్తాను నియమించింది. ఆయన్నే డీజీపీగా కొనసాగించాలని కూటమి ప్రభుత్వం భావించింది. కానీ అనూహ్యంగా ఆయన స్థానంలో ద్వారకా తిరుమలరావు నియమితులయ్యారు. అయితే కొన్ని అనివార్య కారణాలతోనే హరీష్‌కుమార్ గుప్తాను మార్చినట్లు తెలుస్తోంది. ఆయన నెలన్నర పాటూ డీజీపీగా కొనసాగారు. ద్వారకా తిరుమలరావు డీజీపీగా ఒకటి, రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది.

## పార్టీలో ఉంటూ విమర్శలు తగదు : టీడీపీ

(మొదటి పేజీ తరువాయి)విషయం నియోజకవర్గంలోనే అందరికీ తెలుసని, అలాగే ప్యాకేజీ స్టార్ వెంకటరెడ్డి గురించి కూడా అందరికీ తెలుసని విమర్శించారు. ఆయన ప్రతి ఎన్నికల్లో ఎవరి దగ్గర ఎంత ప్యాకేజీ తీసుకుంటున్నారు బై ఎలక్షన్ లో ఆయనకు అందినటువంటి ప్యాకేజీ కూడా అందరికీ తెలుసు అని అన్నారు. ఎంపీటీసీ ఎన్నికల్లో విశ్వనాథరెడ్డి తో కలిసి పార్టీకి ద్రోహం చేసిన విషయం కూడా నియోజకవర్గ నాయకులు అందరికీ తెలుసని విమర్శిం చారు. శివారెడ్డి కొడుకుగా నీకు పార్టీలో స్థానం ఉన్న, నువ్వు సర్పంచిని గెలిపించుకున్న, నువ్వు సర్పంచ్ దగ్గర ఎంత తీసుకున్నావో అనే విషయం అందరికీ తెలుసు అని, ఇలాంటి విషయాలు అధిష్టానానికి తెలిసి నియోజక వర్గంలో పార్టీ పక్కన పెట్టడంతో పిచ్చెక్కి విజయమ్మపైన రితీష్ రెడ్డి మీద ఏవేవో పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎవరి చేతనో మాట్లాడించడం కాదు ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని, ఎక్కడైనా ఎప్పుడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధమని వెంకటరెడ్డికి సవాలు విసిరారు. ఇలాంటి పిచ్చి వాగుడు మరొకసారి వాగితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇలాంటివారిని పైన పార్టీ వెంటనే తగు చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాశినాయన, కలసపాడు, పోరుమామిళ్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీట్ పై సమగ్ర విచారణ జరిపించాలి


### - ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగు రవి

పోరుమామిళ్ళ, సూర్య వాస్తవం: గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వీరపోగు రవి మాట్లాడుతూ నీట్ యూజీ 2024 ఫలితాల్లో హర్యానాకు చెందిన ఒకే పరీక్షా కేంద్రంలో ఏడుగురు విద్యార్థులకు ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ రావడం, వారందరికీ 720/720 మార్కులు రావడంతో ఎన్నో అనుమానాలు వస్తున్నాయి.అదే సెంటర్లో ఎగ్జామ్ రాసిన జాన్వీ అనే విద్యార్థిని 179 ప్రశ్నలను అట్టెంప్ట్ చేయగా అందులో 163 కరెక్ట్ అయ్యాయి.ఆమెకు 636 మార్కులు రావాలి కానీ 720/720 ఎలా వచ్చాయంటూ ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.ఎంతో మంది విద్యార్థులకు సాధ్యం కాని విధంగా 718, 719 మార్కులు వచ్చాయి.. (౦4, -1) విధానాన్ని నీట్ ఎగ్జామ్‌లో ఫాలో అవుతారు.అలాచూసుకుంటే 718,719 మార్కులు ఎలా సాధ్యమని నెట్టింట ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.ఈ నీట్ ఎగ్జామ్ వివాదంపై ఎన్టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) వివరణ ఇస్తూ పరీక్షలో సమయం కోల్పోయినట్లు నివేదించిన అభ్యర్థులకు గ్రేస్ మార్కులు ఇవ్వడం వల్ల 718, 719 మార్కులు వచ్చాయని మరియు ఒక ప్రశ్నకు రెండు సరైన సమాధానాలు ఉన్నాయి. అందువల్ల రెండు ఆప్షన్లు సరైనవిగా ప్రకటించి 44 మంది అభ్యర్థుల మార్కులు 715 నుంచి 720కి పెరిగాయని వివరించింది. కానీ కొంత మంది విద్యార్థులకు 100 పైగా గ్రేస్ మార్కులు కలిపారు.ఇదిలా వుంటే మొదటి సారి జూన్ 14 తారీకున ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించి,ఎన్నికల కౌంటింగ్ రోజున (జూన్ 4) పరీక్షా ఫలితాలు విడుదల చేయటంతో ఎన్నో సందేహాలు లేవనెత్తాయి.అంత అవసరం ఎందుకు వచ్చింది అని ఎస్ఎఫ్ఐ ప్రశ్నిస్తుంది .కేంద్ర ప్రభుత్వం విద్య కేంద్రీకరణలో భాగంగా నీట్ పరీక్షను తీసుకువచ్చి విద్య ప్రైవేటీకరణ చేస్తుంది. దేశం మొత్తం ఒకే పరీక్ష ఉండాలని విద్యార్థులపై ఒత్తిడిని పెంచింది. ఇది పూర్తిగా రాష్ట్రాల యొక్క హక్కులను కలరాయడమే అవుతుందని ఎస్.ఎఫ్.ఐ తెలుపుతుంది.నేషనల్ టెస్ట్ ఏజెన్సీ నిర్వహించిన పరీక్షలన్నీటిపై విచారణ జరిపించాలి.పరీక్ష నిర్వహణలో వైఫల్యం చెందినందుకుగానుఈ ఏజెన్సీ ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నాయకులు వంశీ, తరుణ్, పవన్, ప్రేమ్, విజయ్,తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్ఆర్ సిపి కౌన్సిలర్లపై దాడి దురదృష్టకరం

## వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి



**అన్నమయ్య సూర్య వాస్తవం :** రాయచోటిలో వైఎస్ ఆర్ సిపి కౌన్సిలర్లపైన దాడి చేయడం దురదృష్టకరమని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రశాంత వాతావరణానికి అలవాట పడ్డ రాయచోటి ప్రజలకు ఈ రకమైన దాడులు చేసి భయాందోళనలకు గురిచేయడం సరైన పద్ధతి కాదన్నారు.బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు ఇలాంటి ఘటనలు జరగనీయకుండా చూడాల్సిన బాధ్యతఉందన్నారు.అధికారమనేది ఎవ్వరికీ శాశ్వితం కాదన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడూ ఎవ్వరిపైనా కక్ష్యపూరిత రాజకీయాలు చేయలేదన్నారు. మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ కొలిమి హారూన్‌బాషఇంటిపైకివచ్చి దాడికి దిగి, భయభ్రాంతులకుగురిచేయడం, వాళ్ళ వాహనాన్ని ధ్వంసం చేయడం అరాచక చర్యగా అభివర్ణించారు. అలాగే 7 వ వార్డు కౌన్సిలర్ భర్త ఇర్ఫాన్ ను కత్తితో పొడిచి తీవ్రంగా గాయ పరచడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. కత్తిపోట్లకు గురైన ఇర్ఫాన్ ప్రస్తుతం కడపలో చికిత్స పొందుతున్నారన్నారు. దాడులు చేయడమే కాకుండా రాబోయే రోజుల్లో ఇలాంటి దాడులు మరిన్ని చేస్తామంటూ వైసీపీ నాయకుల ఇండ్ల ఎదుటనే ప్రత్యక్షంగానూ, ఇటు ఫోన్లలో బెదిరిస్తుండడం చాలా దురదృష్టకర మన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరికి నచ్చిన పార్టీకి సపోర్ట్ చేసివుంటారు, వాళ్లపైన దాడి చేయడం ఎంతవరకు సమంజస మన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసింది నేనని, నాపై పగ,కక్ష్య తీర్చుకోవాలన్న భావన వున్న వారు తనపైన నేరుగా తీర్చుకోవాలే కానీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు నిలిచిన నాయకులు, కార్యకర్తల జోలికి వెళ్లి,దాడులుచేసి, భయభ్రాం తులకు గురి చేయడం సరైన పరిణామం కాదన్నారు. పోలీసు అధికారులు స్పందించిబాద్యులపైచర్యలుతీసుకుని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగ కుండా చూడాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రస్తుతం తాను విజయవాడలో వున్నానని, త్వరగా రాయచోటికి చేరుకుని బాధితులను కలిసి అండగా నిలుస్తానన్నారు. ఇలాంటి ఘటనలు చేస్తే ప్రస్తుతం మీకు సంతృప్తి కలగవచ్చుకానీ, భవిష్యత్‌లో ప్రజ ల్లెవ్వరూ మర్చిపోరన్నారు.పగలుపెరుగుతూపోతే సమాజానికి నష్టమన్నారు.ఈఉద్దేశ్యంతోనేఉద్రేకాలకు తావివ్వకుండా తాము పాలన చేశామన్నారు. కానీ ఇలాంటి సంఘటనలుచేసితమపార్టీకార్యకర్తలు, నాయకులకు ఇబ్బందులుకు గురిచేస్తే ప్రతిఘటన తప్పదని ఆయన హెచ్చరించారు.జిల్లా ఎస్ పి ఈ అంశాలపైప్రత్యేకదృష్టిసారించిఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని, ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

# తాడిపత్రి తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

- ఐఎస్ఓ ప్రమాణాలతో తహసీల్దార్ కార్యాలయం ఉండాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో మరమ్మత్తు పనులను చేపట్టాలి



**అనంతపురం సూర్యవాస్తవం :** తాడిపత్రి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కార్యాలయ సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకుని మండల మ్యాప్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని తహసీల్దార్ కార్యాల యాలను తనిఖీ చేయడంలో భాగంగా ఈరోజు తాడిపత్రి తహసీల్దార్ కార్యాల యాన్ని తనిఖీ చేశామన్నారు. ఐఎస్ఓ ప్రమాణాలతో తహసీల్దార్ కార్యాలయం ఉండాలన్నారు. నాణ్యతా ప్రమాణాలను మరింత మెరుగుపరిచి తహసీల్దార్ కార్యాల యానికి ఐఎస్ఓ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేయాలన్నారు. కార్యాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు.- అనంతరం పట్టణంలోని స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మెజిస్ట్రేట్ కోర్టులో అవసరమైన మరమ్మత్తు పనులను ఆర్.అండ్.బి ఎస్ఈ ద్వారా చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.ఆంజనేయులు, కార్యాలయపు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమం




**అన్నమయ్య సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి లోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం మొదటి సంవత్సరం పాలిటెక్నిక్ విద్యార్థిని విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట స్పెషల్ జ్యుడీషియల్ రెండవ కోర్టు మెజిస్ట్రేట్ పి. శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ అంకితభావంతో తరగతి గదిలోని పాఠాలను ప్రయోగశాలల యందు నిర్ధారించుకొని తరగతి పాఠ్యాంశాలపై పూర్తి అవగాహనతో అభ్యసించాలని, కమ్యూనికేషన్ స్మార్ట్ స్కిల్స్ పై పట్టు సాధించి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు . శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి తర్వాత విద్యార్థి వేసే ప్రతి అడుగు ఎంతో కీలకమైనదని ,అదే భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేస్తుందని అభిప్రాయపడ్డారు .10 తర్వాత పాలిటెక్నిక్ కోర్స్ లో చేరి పూర్తి చేసుకుంటే చిన్న వయసులోనే ఉద్యోగం, ఉన్నత విద్య అవకాశాలు సొంతం చేసుకునే వీలుందని వీటిని పూర్తి చేసిన తరువాత కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలకు పోటీ పడవచ్చు అని సూచించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలైన రైల్వే ,ఆర్మీ, గెయిల్,ఓఎన్జిసి, డిఆర్డిఓ,బెల్, మహారత్న,నవరత్న మరియు సింగరేణి వంటి సంస్థల యందు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి రోడ్ బిల్డింగ్స్ ,పంచాయతీ, ఇరిగేషన్ ,మున్సిపాలిటీ వంటి సంస్థలలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని వివరించారు ప్రైవేటు రంగంలో కన్స్ట్రక్షన్, ఆటోమొబైల్స్, పవర్ ప్లాంట్, మ్యానుఫ్యాక్చరింగ్, కమ్యూనికేషన్స్ రంగాల్లో విస్తృతమైన అవకాశాలను అందిస్తున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ ఉపాధ్యాయుడు డాక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ గత 23 సంవత్సరాల నుండి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఎంతోమంది రూరల్ ఏరియా విద్యార్థిని విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించి ఉజ్వల భవిష్యత్తును కల్పించిందని అభిప్రాయపడ్డారు. పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జ్ వి. ప్రతాపరావు మాట్లాడుతూ రాయచోటి పరిసర మండల కేంద్రాల పరిధి నుండి బస్సు సౌకర్యం కల్పిస్తున్నదని, వివిధ పోటీ పరీక్షలకు అవసరమగు అర్థమెటిక్ రీజనింగ్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ కల్పిస్తున్నామని, ఆధునిక డిజిటల్ లైబ్రరీ సౌకర్యం ,బాల బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి సౌకర్యం అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడికి, మంగంపేటలో రోడ్డు ప్రమాదం



**రైల్వే కోడూరు (సూర్యవాస్తవం) :** నియోజకవర్గంలో ఓబులవారిపల్లె మండలం మంగంపేట బైపాస్ రోడ్డు మీద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కెవివి ఆర్ ఆర్ పురం ఉపాధ్యాయుడు కె వి ఎల్ ఎం ప్రసాద్ రాజంపేటలో జరిగే ఆడిటింగ్ కోసం బైక్‌పై వెళుతుండగా ట్యాంకర్ లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయ పడ్డాడు.ఈ ప్రమాదంలో ప్రసాద్ కు కాలు విరిగిందని స్థానికులు తెలిపారు.ఏది ఏమైనప్పటికీ ఆయనకు ప్రాణాపాయం తప్పిందని స్థానిక ప్రజలు తెలిపారు. యాక్సిడెంటుకు గల కారణాలు పూర్తిగా తెలియాల్సి ఉంది.

## విద్యుదాఘాతంతో రైతు మృతి



**నార్పల సూర్యవాస్తవం:** మండలంలోని బొందలవాడ గ్రామంలో చంద్రమౌళి (48)అనే రైతుగురువారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాలు మేరకు.బొందలవాడ గ్రామానికి చెందిన రైతు చంద్ర మౌళి వ్యవసాయ మోటార్ ఆన్ చేస్తుండగా స్టార్టర్ పెట్టెకు విద్యుత్ ప్రవహించడంతో విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడు బొందలవాడ గ్రామపంచాయితీ వార్డు మెంబర్ గా కొనసాగుతూ ఉండేవాడు.టిడిపి జిల్లనాయకులు ఆలం వెంకట నరసా నాయుడు ముఖ్య అనుచరుడుగా ఉండేవాడు.మృతునికి భార్య ఉంది. కుటుంబసభ్యుల పిర్యాదు మేరకు నార్పల పోలీసులు కేసునమోదు చేసుకొని శవాన్ని శవపరీక్ష నిమిత్తం అనంతపురం సర్వజన వైద్యశాలకు తరలించారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసా నాయుడు,టిడిపి జిల్లనాయకులు ఆలం వెంకట నరసా నాయుడు రైతు చంద్రమౌళి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.కుటుం బసభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.


## నారాయణగిరి ఉద్యానవనాల్లో ని క్యూ లైన్లను పరిశీలించిన టీటీడీ ఈవో

### పారిశుద్ధ్యం సరిగా లేనందుకు సంబంధిత అధికారికి షోకాజ్ నోటీసు జారీ

**తిరుమల సూర్య వాస్తవం:**టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు అధికారులతో కలిసి గురువారం నారాయణగిరి షెడ్ల వద్ద వివిధ క్యూ లైన్లను పరిశీలించారు. ఇందులో భాగంగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌కు వెళ్లే సర్వ దర్శనం, స్లాటెడ్ సర్వ దర్శనం, ప్రత్యేక ప్రవేశ దర్శనం క్యూ లైన్లను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనం కల్పించేందుకు ఇంజినీరింగ్, విజిలెన్స్ అధికారులకు పలు సూచనలుచేశారు.నారాయణగిరిషెడ్లలోని క్యూలైన్ల పరిశీలనలో భాగంగా సరైన పారిశుద్ధ్య చర్యలు లేకపోవడంతో సంబంధిత అధికారికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. ఈవో వెంట జేఈఓలు శ్రీమతి గౌతమి, శ్రీ వీరబ్రహ్మం, సివిఎస్‌వో శ్రీ నరసింహ కిషోర్, సిఈ శ్రీ నాగేశ్వరరావు, ఎస్ఈ2 శ్రీ జగదీశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

## చిన్నారి అపహరణ

**నార్పల సూర్య వాస్తవం :**అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం లోని మండల కేంద్రమైన నార్పలకు చెందిన ఆటో డ్రైవర్ కూతురు ఆడుకుంటూ ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు గురువారం మధ్యాహ్నం 2.30 నిమిషాల సమయంలో ఆ చిన్నారిని అగంతకులు అపహరించినట్లు బాధితుడు పోలీసులకు పిర్యాదు చేశాడు.చిన్నారి ఆచూకీ తెలిపిన వారు ఈ ఫోన్ నంబర్‌కు సమాచారం అందించాలని 9963582248 తెలిపారు.



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
శుక్రవారం
21 జూన్ 2024



# రెచ్చగొట్టే.వ్యాఖ్యలు చేస్తారు జాగ్రత్త : అధైర్య పడకండి అండగా ఉంటా





**గుంతకల్లు ప్రతినిధి సూర్య వాస్తవం :** గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు వై వెంకట్రామిరెడ్డి పామిడి పట్టణంలో ఉన్నటువంటి. అనిమి రెడ్డి ఫ్యాక్టరీ నందు కార్యకర్తలు సమావేశం నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా నా ఇంటి తలుపులు తెరిచే ఉంటాయి గెలుపు ఓటములు అన్ని తట్టుకునే ప్ర జక్షేత్రంలో ఉన్నాము ఈ మధ్యకాలంలో కొంతమంది మన కార్యకర్తలనుమన అభిమానులు రెచ్చగొట్టి వ్యాకలు చేసి ఎలాగని ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారు అలాంటివి పట్టించుకోకుండా ప్రశాంతంగా జీవనం చేయండి ఎందుకంటే. ఎవరు.ఏమను కున్నా ఒక కార్యకర్తకు అండగా ఉంటాను మీరు ఎవరు అధైర్య పడకండి రాష్ట్ర చరిత్రలోనే. నియోజకవర్గంలో మా కుటుంబం గురించి తెలియని వారు ఉండరు.మా కుటుంబం అంటే రాష్ట్ర చరిత్రలోనే ఉన్నాము కొంతమంది గాలి మా టలు మాట్లాడి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు ఆరోపణలు చేస్తున్న అన్ని చూస్తే ఊరికే ఉన్నాం ఎందుకంటే గొడవలు మాకు కొత్త కాదు మా కుటుంబంలో1983నుంచి.ఇప్పటివరకు శాసన సభలో. మేము ఎప్పుడూ ఉంటాం రెచ్చగొట్టే వ్యాకులకు దూరంగా ఉన్నామంటే కేవలం మా కుటుంబాన్ని ఎవరు ఏమి చేయలేరు మమ్మల్ని నమ్ముకున్న కార్యకర్తలను ఇబ్బందులు గురి చేస్తున్నారని మేము బాధపడుతున్నాము గతంలో జరిగినదానినిమరిచిపోయి మన మందరంకలిసి కట్టుగాఉండి మరల ప్రక్షేత్రం లో నేను ఎమ్మెల్యేగా ఫస్ట్ సారి. 5000 ఓట్లతో ఓడిపోయి 40 వేల ఓట్లతో గెలిచాను మరలా ఇప్పుడు ఓటమి వలన నాలో ఉన్న తప్పులు తెలుసుకొని కార్యకర్తల కోసం అండగాఉంటాననిభరోసాఇచ్చారు ఈ కార్యక్ర మంలోమాజీమార్కెట్చైర్మన్కత్రిమల చెన్నకేశవరెడ్డి పాల్యం నారాయణరెడ్డి అనిమిరెడ్డి. గౌస్. ఈశ్వర్ రెడ్డి చుక్కలసూరి.తుల్లాభాయ్.దేవేంద్ర. సల్లు. జనార్ధన్‌రెడ్డిచంద్రశేఖర్‌రెడ్డి.పురంధర్ రెడ్డి. నరసి ంహులు.కొండూరుబబ్లు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీ..!



**దువ్వూరు, సూర్య వాస్తవం :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు జిల్లా విజిలెన్స్ అధికారి యోగాంజనేయరెడ్డి మండల అభివృద్ధి అధికారి సుగుణశ్రీ లు తెలిపారు.గురువారం స్థానిక మండల పరిషత్ సభా భవనం నందు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు 2023 ఏప్రిల్ నుండి 2024 మార్చి వరకు జరిగిన పనులను గురించి తనిఖీ చేయడం జరుగు తుందని జిల్లా విజిలెన్స్ అధికారి యోగాంజనేయరెడ్డి ఎంపీడీవో సుగుణశ్రీ లు తెలియచేశారు .ఉపాధి హామీ సిబ్బంది సోషల్ ఆడిట్ సిబ్బంది కలసి సమన్వయంతో పని చేయాలని వారికి తెలియజేశారు. మండలంలోని 23 గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ పనులపై తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. ఎక్కడైనా పొరపాట్లు జరిగి ఉంటే రికవరీ చేయడం జరుగుతుందని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో డాక్టర్ వసంత కుమార్ ,సామాజిక తనిఖీ సారుధ్య వహిస్తున్న స్టేట్ రిసోర్స్ పర్సన్ భాస్కర్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సుబ్రహ్మణ్యం, ఉపాధి హామీ ఈసీ ఇందిరా ప్రియాంక ,తదితరులుపాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు

**లక్కిరెడ్డిపల్లె సూర్యవాస్తవం :** లక్కిరెడ్డిపల్లె సాంఘిక సంక్షేమ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం చేస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ విజయ ఒక ప్రకటనలో తెలిపారు.6, 7,8,9 తరగతులలో మిగిలిన సీట్లకు ఈనెల 25న దరఖాస్తులు చేసు కొని ఈనెల 27న ఉదయం 9 గంటలకు గురుకుల పాఠ శాలలో పరీక్ష ఉంటుందని, దర ఖాస్తు చేసుకున్న విద్యార్థులు పరీక్షకు హాజరు కావాలని ఆమె తెలిపారు.పరీక్ష అనంతరం ఎంపిక చేసి పాఠశాలలో చేర్చు కుంటామని ఆమె తెలిపారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రెవిన్యూ యంత్రాంగా ఎల్లప్పుడు ముందుండాలి

డిఆర్వో సత్యనారాయణ





**అన్నమయ్య సూర్యవాస్తవం :** ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రెవిన్యూ యంత్రాంగా ఎల్ల ప్పుడు ముందుండాలని డిఆర్ఓ సత్యనారా యణ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు రెవిన్యూ దినోత్సవ వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ మాట్లా డుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రెవిన్యూ యంత్రాంగా ఎల్లప్పుడు ముందుండి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు పరిష్కరించాల న్నారు. ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చే అర్జీలపై రెవెన్యూ అధికారులు సిబ్బంది వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రజాసమస్యలు ఎప్పుడైతే తగ్గుతాయో ఆరోజురెవిన్యూవ్యవస్థపూర్తీస్థాయిలో పనిచేసినట్లని తమఅమూల్యమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. అన్నమయ్య జిల్లాలోని రెవెన్యూ అధికారులందరూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.డిప్యూటీ తహసిల్దార్ నరసింహ కుమార్ మాట్లాడుతూ....జి ఒ నెంబర్ 81ని తీసుకవచ్చి జూన్ 20 న రెవిన్యూ డే గా జరుపుకోవడానికి కృషి చేసిన బొప్పరాజు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రెసిడెంట్ ఏపీ ఆర్ ఎస్ ఏ జనరల్ సెక్రటరీ రమేష్ లకు జిల్లా రెవిన్యూ సిబ్బంది తరపున కృతజ్ఞతలు తెలిపారు.1953 లో మొదలై ప్రజలకు అందుబాటులో ఉంటూ వారితో మమేకమై వారి కొరకు పని చేసే వ్యవస్థ రెవిన్యూ వ్యవస్థ అన్నారు. కోడి కూయక మునుపే నిద్రలేచి చిమ్మ చీకటి వరకు ప్రజాసేవకే పని చేసే వారే రెవిన్యూఉద్యోగులని,జనన,మరణ,కుల ధ్రువీకా రణ,రైతులభూములఘనంకాలునిర్వహిస్తూ పని చేసేవ్యవస్థతాహసీల్దార్‌వ్యవస్థఅని గుర్తుచేశారు. ప్రజాసమస్యలపరిస్కారవేదికలో వచ్చే సమస్యలపై రెవెన్యూ మరింత మెరుగ్గా పనిచేసి వచ్చే రెవిన్యూ డే లోగా ప్రజా సమస్యల శాతాన్ని పూర్తీగా తగ్గే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూశాఖలోఉత్తమసేవలుఅందించిన పలువురు విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో గోవిందు, గ్రామ, మండల, జిల్లా రెవిన్యూ అధికారులు కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారం కోసమే ప్రత్యేక గ్రామసభలు



**లక్కిరెడ్డిపల్లె సూర్యవాస్తవం :** గ్రామంలోని సమస్యలు పరిష్కారం కోసమే ప్రత్యేక గ్రామ సభ ఏర్పాటు చేస్తున్నట్లు ఈఓపిఆర్డి పట్నాయక్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని రెడ్డివారిపల్లె గ్రామంలో ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలను అడగగా గ్రామస్తులు జోక్యం చేసుకొని గ్రామంలో ముఖ్యంగా త్రాగునీరు, వీధి దీపాలు, మురుగు కాలవలు, ఉపాధి పనులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. అలాగే దండేవాండ్లపల్లెకు రోడ్లు ఏర్పాటు చేయాలని దండేవాండ్లపల్లె గ్రామస్తులు అధికారులను కోరారు. హరిజనవాడలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని ప్రధాన రోడ్డు నుంచి హరిజన వాడలోకి రోడ్డు ఏర్పాటు చేయాలని వారు కోరారు.వీధి దీపాలు ఏర్పాటు చేయాలని రాత్రి వేళలో దార్లల్లో విషపురుగులు తిరుగుతుంటాయని వీధిదీపాలుత్వరితగతినఏర్పాటుచేయాలని గ్రామస్తులు అధికారులను కోరారు. డ్వాక్రా సంఘాల మహిళలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించి కొత్త రుణాలు తీసుకోవాలని ఏపీఎం నిరంజన్ తెలిపారు. అడిగిన ప్రతికూలీకిఉపాధిపనులుకల్పించాలని సర్పంచ్ భూదేవమ్మ ఉపాధి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సుదర్శన్ రెడ్డి, ఏపీవో పెంచలయ్య,మాజీజడ్పిటిసి మోహన్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా 238వ రెవెన్యూ దినోత్సవం



మాజీ విఆర్ఓను సన్మానిస్తున్న తహసిల్దార్ ఉమారాణి

**దువ్వూరు, సూర్య వాస్తవం :** మండల తహసిల్దార్ కార్యాలయంలో 238వ రెవెన్యూదినోత్సవంఘనంగానిర్వహించినట్లుతాసిల్దార్ ఉమారాణి పేర్కొన్నారు. గురువారము మండల కార్యాలయంలో తహసిల్దార్ ఉమారాణి ఆధ్వర్యంలో రెవెన్యూదినోత్సవంసిబ్బందితోకలిసినిర్వహించారు.ఈసందర్భంగా తాహ సిల్దార్ ఉమారాణి మాట్లాడుతూ 1786వ సంవత్సరం జూన్ నెల 20 వతేదీన అప్పటి బ్రిటిష్ పాలకులు ఏర్పాటు చేశారన్నారు.238 వ రెవిన్యూ దినోత్సవం వేడుకలు నిర్వహించడం చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్‌విఆర్‌ఓసానేపల్లెబయపురెడ్డినిసన్మానించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,ఆర్ ఐ, వీఆర్వోలు, మండల సిబ్బంది, తదితరులుపాల్గొన్నారు

# గంగమ్మ తల్లి జాతర మహెూత్సవంలో పాల్గొన్న బత్యాల

**రాజంపేట టౌన్ సూర్య వాస్తవం :** గురువారం నాడు రాజంపేట మండలం తాళ్లపాక పంచాయతీ సిద్దలపల్లి రాసపల్లి గ్రామంలో శ్రీ గంగమ్మ తల్లి జాతర మహెూత్సవం సందర్భంగా టిడిపి నేతలు తెలుగుయువత పార్లమెంట్ అధికార ప్రతినిది జగదాభి పాండురాజు మరియు బూత్ కన్వీనర్ జగతాభి రాజేంద్ర రాజు ఆహ్వానం మేరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేటనియోజకవర్గఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడుఈ సందర్భంగా వారు ఆయనను శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సత్క రించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.లిఅనంతరం వారి ఇంట్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఐఎంఎం మహబూబ్ బాషా జన్మదిన వేడుకలు

### ఎమ్మెల్యే ,ఎంపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వైనం



**అనంతపురం క్రైం ( సూర్యవాస్తవం) :** టిడిపి మైనార్టీ నాయకుడు ఐ.ఎం.ఎం మహబూబ్‌బాషాజన్మదినవేడుకలుగురువారంనాడు ఘనంగా నిర్వహించారు. స్థానికటీడీపీకార్యాలయఅనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ఆదేశాలమేరకుకేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో కేక్ కట్ చేసి ఐఎంఎం భాషకు పుష్పగుచ్చాన్ని అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు



**రాజంపేట సూర్యవాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సుగవాసి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణు లు లు ప్రత్యేక కేకులు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ భువనేశ్వరి జన్మదిన వేడుకలనునిర్వహించి భువనమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోండి

**పత్తికొండ సూర్యవాస్తవం:** పత్తికొండ మండలంలో వ్యవసాయ సహకార పరపతిసంఘంసభ్యులుగా ఉన్న రైతులు సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాలని కార్యనిర్వహణఅధికారికె.యేసు ప్రవక్త మీడియాకు తెలిపారు. రైతుల భూమి పాసుబుక్,ఆధార్,పాన్‌కార్డులజిరాక్సుతోపాటురెండుఫోటోలు పీ.ఏ.సీ.యస్ సిబ్బందికి అందజేస్తే సభ్యత్వాలను ఆన్లైన్లో నమోదు చేస్తామన్నారు. రెన్యువల్ చేసుకొని రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వర్తించవని తెలిపారు.



## ఉపాది హామీ..పథకాని రైతులకు అనుసంధానం చేయడం

### చరిత్రలో నిలిచిపోతాడు మా నాయకుడు పవన్



**గుంతకల్లు ప్రతినిధి సూర్యవాస్తవం :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్.ఉప ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు తీసుకోవడం జరిగింది అందులో మొదటి సంతకం కింద ఉపాధి హామీ పథకాన్ని రైతులకు అనుసంధానం కింద తీసుకున్న ఎంతో అద్భుతమైన నిర్ణయమని మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ గుప్తా పాత్రికేయుల సమావేశం నిర్ణయం నిర్వహించారు అనంతరం. మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ గుప్తా.మాట్లాడుతూ అది దేశ చరిత్రలోనే రైతాంగం పట్ల ఎంతో అద్భుతంగా దీన్ని భావిస్తున్నాం ఎన్నో సంవత్సరాలుగా జరగాలని మేము అందరం కూడా కోరుకున్నాం అది నిన్నటి రోజు జరగడం చాలా సంతోషకర విషయం ముఖ్యంగా ఇది ఎంత ప్రభావం చూపిస్తుంది అంటే ఒకప్పుడు ఉచిత విద్యుత్ ఎంత ప్రభావం చూపించిందో అంతకంటే ఎక్కువ దీని ప్రభావం ఉంటుందని ఈరోజు చెప్పగలుగుతాం ఎంతోమంది రైతాంగం చేయాలనుకున్న చదువుకున్న వాళ్లు కూడా రైతాంగం పని చేయాలనుకున్న కూలీల గేయానికి భయపడి రైతాంగానికి దూరంగా ఉండి పంట పండించే కార్యక్రమానికి దూరంగా ఉన్నారు కానీ ఈరోజు ఉపాధి హామీ పథకం రైతాంగానికి అను సంధా నం చేయడం వల్ల రైతుకు ఉన్న ఏకైక సమస్య కూలీల సమస్య ఇవాళ తీరు నుంది ప్రజల పక్షాన మా గుంతకల్ నియోజవర్గ ప్రజలు పక్షాన ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలుపు తున్నాము అంతేకాకుండా గత ఐదు సంవత్స రాలుగా రైతులకు రైతులకు ఎటువంటి పరికరాలు వచ్చింది లేదు ఒక ఇన్పుట్ సబ్సిడీ వచ్చింది లేదు వీటన్నిటి కూడా తిరిగి మళ్లీ ప్రవేశపెడతారని ప్రభుత్వానికి విన్నవించు కుంటు న్నాము అంతే కాకుండా గతంలో 16 వేల రూపాయలు కడితే ఒక విద్యుత్ మోటార్ కనెక్షన్ రైతులకు వచ్చేది కానీ ఇవాళ రైతు మీద దాదాపుగా 3 లక్షల రూపాయలు భారం పడుతున్న సందర్భంఇదిఇది కూడా రైతులకు భారం లేకుండా సరి చేయాలని వానికి వినియోగించు కుంటున్నారు ఇక్కడున్న ప్రస్తుతం ఎమ్మెల్యే కి అభినందిస్తు న్నాను.గెలిచి రావడం ఇంకో విన్నపం ఏమిటంటే గుత్తి ప్రజలకు త్రాగు నీరు చాలా ఇబ్బంది కరంగా ఉంది గత కాంగ్రెస్ ప్రభుత్వం లోనే గుర్తు చెరువుకి నీటి కేటాయించడం జరిగింది అయితే గత వైఎస్ఆర్ ప్రభుత్వం గుత్తి చెరువులో గృహాలు కోసం స్థలాల్లో కేటాయిం చారు కాబట్టి అక్కడ ప్రస్తుతం సాగు చేయలేకపోతున్నారు గుత్తి చెరువు ని తాగునీటి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కింద మార్చి అక్కడ మురికి నీరు ని పక్కదారి పట్టి రావడానికి మంచినీటి కొరకు వాడుకుంటే గుత్తి ప్రజలకి తాగునీటి సమస్య తీరుతుందని నేను భావిస్తున్నాను ఈ కార్యక్రమంలో. మాజీ ఎమ్మెల్యే మధుసూర గుప్తా అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఆమ్లెట్ మస్తాన్



**గుంతకల్లు ప్రతినిధి సూర్యవాస్తవం :** అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులుడిజి ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు. మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని వారి స్వగృహంలో కలవడం జరిగినది చంద్రబాబు నాయుడుకి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినందుకు శుభాకాంక్షలు తెలుపుతూ బొకే శలవలతో సత్కరించి శ్రీకృష్ణుని విగ్రహము బహుకరించడం జరిగినది అలాగే ఈరోజు నారా భువనేశ్వరి జన్మ దిన సందర్భంగా విజయవాడకనకదుర్గమ్మసన్నిధిలో పూజలు చేయించి నారా భువనేశ్వరి అమ్మగారు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మ వారిని కోరుకోవడంజరిగినదిఈ కార్యక్రమంలో గుంతకల్ మార్కండేయగుడిగౌరవఅధ్యక్షులు కే.నారాయణ స్వామి నియోజకవర్గ కార్యదర్శి మోహన్ యాదవ్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి లక్ష్మయ్య హొటల్ అసోసియేషన్ నాయకులు కిష్టప్ప గుంతకల్ తెలుగు యువత నాయకులు చిరంజీవి తెలుగుదేశం పార్టీ వీరాభిమాని వెంకటేష్ వంశీ వెంకీ ఆటో యూనియన్ నాయకులు నాగరాజు తెలుగుదేశం పార్టీ క్రియాశీలక కార్యకర్త వాల్మీకి లక్ష్మీనారాయణ అంజి అమర్నాథ్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ నేత శామీర్ పాల్గొనడం జరిగినది

## ప్రజలకు మెరుగైన సేవలందించాలి

### ఘనంగా రెవిన్యూ దినోత్సవం – సిద్దవటం తహశీల్దార్ మురాషావలి



**సిద్దవటం సూర్య వాస్తవం :** రెవిన్యూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలందించాలని సిద్దవటం తహశీల్దార్ మురాషా వలి సిబ్బందికి సూచించారు. మండలకేంద్రమైన సిద్దవటంలో తహసీల్దార్ కార్యాలయంలో గురు వారం రెవిన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మొదటగా 1786 సంవత్సరంలో భారత దేశంలో రెవిన్యూ బోర్డు ఏర్పడిందన్నారు. నాటి నుంచి నేటి వరకు రెవిన్యూ శాఖ కీలకంగా ఉందన్నారు. అన్ని శాఖల సమన్వయంతో రెవిన్యూ శాఖ ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించడంతో పాటుగా ప్రకృతి వైపరీత్యాలు సంభావించినా, కరోనా సమయంలో కీలకంగా వ్యవహరించిందన్నారు. ప్రజలను రెవిన్యూ సిబ్బంది కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా వారి పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది రెవిన్యూ దినోత్సవంగా ప్రకటిస్తూ జీఓ నెంబర్ 81 జారీ చేయడం జరిగిందన్నారు. డిప్యూటీ తహసీల్దార్ మాధవి లత మాట్లాడుతూ రెవిన్యూ శాఖకు ఒక దినోత్సవాన్ని ప్రభుత్వం ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. రెవిన్యూ సిబ్బంది ప్రజలతో మమేకమై సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు ,ప్రజలకు 24/7 అందుబాటులో ఉండేది రెవిన్యూ శాఖ అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మాధవిలత, ఏఎస్ఓ శివ ప్రసాద్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అనురాధ, సీనియర్ అసిస్టెంట్ చంద్ర, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, వీఆర్వో లు, వీఆర్ఏ లు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



## విద్యతోనే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యం

### పద్మ మహిళ మండలి అధ్యక్షురాలు చిన్న అమ్ములు – 36 దళిత కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ



**ఖాజీపేట సూర్యవాస్తవం :** బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతి చెందాలంటే విద్య తోనే సాధ్యమని పద్మ మహిళ మండలి అధ్యక్షురాలు చిన్న అమ్ములు పేర్కొన్నారు మండల కేంద్రమైన ఖాజీపేట లోని కే.బుడ్డయ పల్లి గ్రామంలో గురువారం రోజున 36 దళిత కుటుంబాలకు పద్మ మహిళ మండలి అధ్యక్షురాలు చిన్న అమ్ములు ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మ మహిళ మండలి ఏర్పడింది బడుగు బలహీన వర్గాలకు సేవ చేసేందుకే అని అన్నారు ప్రతి సంవత్సరం తమ పరిధిలోని పాఠశాలలో విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.ముఖ్యంగా మహిళలు తమ పిల్లలను పాఠశాలలకు పంపించాలని కోరారు. మునుముందు కూడా పేద ప్రజలకు సేవ చేసేందుకు మా సంస్థ సిద్ధంగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో జీవారత్నం,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో ఘనంగా రెవిన్యూ దినోత్సవం



**నల్లచెరువు సూర్య వాస్తవం :** మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో గురువారం రెవెన్యూ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 238 ఏళ్ల తర్వాత ప్రతి ఏటా జూన్ 20న రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. ఈ మేరకు గురువారం తాహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది అంతా కలిసి రెవిన్యూ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందు ఈస్ట్ ఇండియా పాలకులు 1786 జూన్ 20న రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేశారన్నారు. ఆ బోర్డు ఏర్పాటై ఇప్పటికీ 238 ఏళ్ళు అయిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రత్యేక జూన్ 20న రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహించి సీనియర్ ఉద్యోగులకు సన్మానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగానే గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ దినోత్సవాన్ని రెవిన్యూ సిబ్బంది అంతా కలిసి ఘనంగా నిర్వహించా మన్నారు. అనంతరం రెవిన్యూ శాఖ ప్రజలకు అందిస్తున్న భూ వ్యవహారాలు, వివిధ ప్రయోజనాల కోసం అందించే ధ్రువీకరణ పత్రాలు నీటి పన్నులతో సహా పలు అంశాలపై తహసిల్దార్ రవికుమార్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఇకపై రెవెన్యూ సమస్యలు సకాలంలో పరిష్కరిస్తామన్నారు. పాత పద్ధతిలోనే వన్ బి వంటి ఇతర సేవలు అందుతాయాన్నారు. అనంతరంసీనియర్వీఆర్ఏలు వెంకట దాస్,నరసింహులనుదృశ్యాలువ కప్పి,పూల మాలలువేసిఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీతహసీల్దార్క్రాంతి,సర్వే డీటి రమణబాబు, ఆర్ఐఅశోక్ కుమార్, విఆర్వోలు, సర్వేయర్లు, వీఆర్ఏలు తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

## అధికారులకు ఎమ్మెల్యే పుట్ట.సుధాకర్ యాదవ్ ఆదేశం



**ఖాజీపేట సూర్య వాస్తవం :** నియోజకవర్గ అభివృద్ధిపై ఆయా శాఖల అధికారులు త్వరిత గతిన ప్రణాళికలు సిద్ధం చేయాలని మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట.సుధాకర్ యాదవ్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు బుధవారం రోజున ఆయన తొలిసారిగా మైదుకూరులో పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా తాను పాటుపడేందుకు సిద్ధంగా ఉన్నానని అందుకు ఆ యొక్క శాఖ అధికారులు కూడా అంతే వేగముతో తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని ఆయన కోరారు అంతేకాకుండా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు అనుసంధానించే దారులు దెబ్బతిన్న గ్రామీణ రోడ్లు మరమ్మత్తులు రహదారుల ఆధునీకరణ పై తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రత్యేకంగా వారు అడిగి తెలుసుకున్నారు అలాగే మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామ వార్డు మున్సిపాలిటీలలో గల ప్రజా సమస్యల పై ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు రానున్న ఐదేళ్ల పాలనలో మైదుకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నదే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆ యొక్క శాఖ అధికారులు పాల్గొన్నారు

# సీతారాంపేటగంగమ్మ తల్లి జాతరులో పాల్గొన్న ముక్కా వరలక్ష్మి

**పుల్లంపేట సూర్యవాస్తవం :** మండలం,గారాల మడుగు పంచాయతీ, సీతారాంపేట గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు గంగమ్మ తల్లి జాతరు హాజరైన రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి గారి సతీమణి ముక్కా వరలక్ష్మీ ,ఈ కార్యక్రమంలో భూడా వెంకటరమణ, ఉమ్మడి నరేంద్ర, గుర్రం పెంచలయ్య, భూడ గోపీనాథ్, పుత్తా శ్రీకాంత్, పుత్త వెంకట్ నాగేంద్ర. బత్తిన వేణుగోపాల్ రెడ్డి,శ్రీనాదం జగదీశ్వర్ రెడ్డి, ముక్కా రజనీకాంత్ రెడ్డి, ఆరే సుధాకర్, బియ్యాల రమణ, వెంకటేష్ ఆచారి, అన్నెపు మహేష్, వెంకటేష్ యాదవ్, డాక్టర్ వేణుగోపాల్, అరవ నాని, తదితరులు పాల్గొన్నారు.



# గంగమ్మ తల్లిజాతరలోపాల్గొన్న ముక్కా వరలక్ష్మి



**పెనగలూరు సూర్యవాస్తవం :** పెనమలూరు మండలం , కొండూరు పంచాయతీ, ఎలక చర్ల గ్రామం-గట్టు వారి పల్లి గ్రామంలోని శ్రీ గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన్న రైల్వేకోడూరు టిడిపి ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి ఈ కార్యక్రమంలో బొజ్జ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శివారెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి,శ్రీనాదం జగదీశ్వర్ రెడ్డి, ముక్కా రజనీకాంత్ రెడ్డి, రాజు కుంట నరసింహ,కావుటూరు గజేంద్ర నాయుడు, వెంకటేష్ ఆచారి, అన్నెపు మహేష్, వెంకటేష్ యాదవ్,డాక్టర్ వేణుగోపాల్, అరవ నాని, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**దువ్వూరు, సూర్య వాస్తవం :** దువ్వూరు మండల కేంద్రమైన వాసవి క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు వాసవి క్లబ్ క్లబ్ ప్రెసిడెంట్ దేవత ఉపేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 20 మందికి పైగా రక్తదానం చేశారని రక్త దానం చేయడం వలన మనిషిలో ఆరోగ్య సమస్యలు అనేవి తగ్గుతాయని నమ్మకంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రొద్దుటూరు పట్టణంలోని సురక్ష వాలంటరీ బ్లడ్ సెంటర్ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలోబచ్చుసత్యనారాయణ, కందుకూరి మహేంద్రనాథ్, రాయవరం చంద్రశేఖర్, కొపోలు కిషోర్, పేర్ల శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.




# తెలుగుదేశం నాయకులతో భేటీ అయినా తెదేపా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి

**నందలూరు సూర్యవాస్తవం :** నందలూరు మండలం పాటూరు పంచాయతీలోని తెదేపా నాయకుడు తోట శ్రీను పిలుపుమేరకు వారి గ్రామానికి వచ్చి కార్యకర్తలతో మాటా మంతి నిర్వహించారు. తధానంతరం పెద్దూరు శివరాంపురం గౌరీ శంకర్ నగర్. ఎస్ టి కాలనీ. నాయకులు అందరూ వచ్చి తమ సమస్యలను మేడా విజయ శేఖర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యలను విన్న మేడా విజయ శేఖర్ రెడ్డి అన్ని విషయాలు చర్చించి సమస్యలకు త్వరలో పరిష్కరిస్తాము అని తెలిపారులిఈ కార్యక్రమంలో.తోట శ్రీను. బాబు.వెంకట సుబ్బయ్య. బాలయ్య.మన్యం. మురళి.చెన్నకేశవ. నాగరాజ. సాతపల్లి వెంకటేష్ నందలూరు మండలం తెదేపా నాయకులు సయ్యద్ అమీర్. షేక్ మౌల్ల.పఠాన్ మహర్ ఖాన్.సుబ్బరాయుడు.పాల్గొన్నారు.



# నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలి : ఎస్.ఎఫ్.ఐ డిమాండ్

**ఖాజీపేట సూర్య వాస్తవం :** మండల కేంద్రమైన ఖాజీపేట లోని పిడబ్ల్యుడి బంగ్లా సమీపాన ఉన్నటువంటిఅంబేద్కర్ విగ్రహం దగ్గర గురువారం రోజుననీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ ఖాజీపేట మండల నాయకులు సుబ్బు ఎస్ఎఫ్ఐ నాయకుల ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సుబ్బు మాట్లాడుతూ నీట్ పరీక్ష నిర్వహిస్తున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ) ని వెంటనే రద్దు చేసి, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం వైద్య విద్య ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇటీవల నీట్ ఫలితాలు భారతదేశంలోని విద్యార్థులందరిని ఆశ్చర్యానికి గుర్తు చేశాయని, 68 మంది విద్యార్థులు మొదటి ర్యాంకు పొం దటం, గ్రేస్ మార్కులు ఇంప్లిమెంటేషన్ చేయటం, జూన్ 14న విడుదల చేయాల్సిన నీట్ ఫలితాలను జూన్ 4వ తేదీన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ రోజున రిజల్ట్ ఇవ్వడం చూస్తుంటే ఇవన్నీ నీట్ పరీక్ష సరిగ్గా నిర్వహించలేదనే సందేహాలకు అద్దం పడుతున్నాయన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశంలో వైద్య విద్య ప్రవేశాల కోసం జరుగుతున్న ఇటువంటి పరీక్షలలో పేపర్ లీకేజ్ అయిందని




ఆరోపణలు, దానికి అనుగుణంగా ఇటువంటి పరిణామాలు ఎంబిబిఎస్ చదవాలనే విద్యార్థులను వారి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, నేడు నీట్ పరీక్ష రాసిన 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని విమర్శించారు. కేంద్రం పెత్తనం చేసేందుకు మాత్రమే నీట్ పరీక్షను దేశవ్యాప్తంగాఒకే సారి ఒకే పరీక్ష నిర్వహిస్తుందని, రాష్ట్రాల పరిధిలో పరీక్షలు నిర్వహించినట్లయితే ఇటువంటి లోపాలు జరగే అవకాశం తక్కువని, జరిగినా ఆ రాష్ట్రానికి మాత్రమే పరిమితం అవుతాయని, ఇవేమీ పట్టని కేంద్ర ప్రభుత్వం తన పెత్తనం కోసం నీట్ పరీక్షను నిర్వహిస్తూ దానిలోని లోపాలను సరి చేయకుండా పేపర్ లీకేజీలు, పరీక్షా ఫలితాల్లో అనేక అవకతవకలు జరగటం దేశ భవిష్యత్తుకు చాలా ప్రమాదమని వారన్నారు. సుప్రీంకోర్టు సైతం నీట్ ఎగ్జామ్ నిర్వహణలో అవకతవకలుజరిగాయని,వాటిని అంగీకరించాలని సూచించినా ఇంతవరకు నీట్ పరీక్షను రద్దు చేయకపోవడం కేంద్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. నీట్ పరీక్షను వెంటనే రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని, వచ్చే విద్యా సంవత్సరం నుండి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే వైద్య విద్య ప్రవేశ పరీక్ష నిర్వహించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే తమిళనాడు, కేరళ, మరికొన్ని రాష్ట్రాలు నీట్ రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించు కుంటామని ఆందోళన చేస్తున్నా పట్టించుకోక పోవడం సిగ్గుచేటని అన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వైద్య విద్య ప్రవేశ పరీక్ష మన రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నాయకులు సుబ్బు, సురేంద్ర, అభి తదితరులు పాల్గొన్నారు

# హర్ష టయోటా షోరూమ్‌ని ప్రారంభించిన ముక్కా వరలక్ష్మి

**రాజంపేట టౌన్ సూర్య వాస్తవం :** రాజంపేట బైపాస్ రోడ్డు నందు హర్ష టయోటా షోరూమ్ మేనేజ్మెంట్ ఆహ్వానం మేరకు నూతన ప్రారంభోత్సవానికి రైల్వేకోడూరుటిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట తెలుగు దేశం పార్టీ నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యం,టయోటావిపిమోహన్ కృష్ణ, సేల్స్ మేనేజర్ కాజా హుస్సేన్, అసిస్టెంట్ మేనేజర్ శివకోటి, టయోటా స్టేట్ హెడ్ నిఖిల్ బత్తిన వేణుగోపాల్ రెడ్డి,శ్రీనాదంజగదీశ్వర్రెడ్డి, ముక్కా రజనీకాంత్ రెడ్డి, రాజు కుంట నరసింహ, కావుటూరు గజేంద్ర నాయుడు, వెంకటేష్ ఆచారి, అన్నెపు మహేష్, వెంకటేష్ యాదవ్, ధర్మ తేజ, డాక్టర్ వేణుగోపాల్, అరవ నాని తదితరులు పాల్గొన్నారు



# గ్రేడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాస్కెట్ బాల్ టోర్నమెంట్



**బంగారుపాళ్యం సూర్యవాస్తవం :** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజక వర్గం, బంగారు పాళ్యం మండలంలోని గ్రేడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ చిత్తూరు నెహ్రూ యువ కేంద్రం సహకారంతో బంగారూపాళ్యం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు గ్రేడ్స్ సంస్థ నిర్వహించిన బాస్కెట్ బాల్ టోర్నమెంట్ లో విజేతలైన వారికి మేమేంటోస్, మెడల్స్, బహుమతులు, సెంట్రల్ గవర్నమెంట్ స్పోర్ట్స్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. గ్రేడ్స్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ శేషాద్రి మాట్లాడుతూ, బంగారు పాళ్యంలో ఆటల పోటీలో గెలు పొందిన వారిని అభినందిస్తూ, విద్యార్థులను స్పోర్ట్స్ లో ఎంకరేజ్ చేయడానికి గ్రేడ్స్ సంస్థ ద్వారా బహుమతులు అంద చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుఎన్.రాజేంద్రన్ మాట్లా డుతూ, గ్రేడ్స్ సంస్థ నెహ్రూ యువ కేంద్రం విద్యార్థులను ప్రోక్షహిస్తున్నం దుకువారికిజిల్లా పరిషత్ హై స్కూల్ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎం ఈ ఓ– 1 పి.నాగేశ్వర్రావు,ఎంఈఓ–2 రమేష్‌బాబు చేతులమీదుగావిజేతలకుబహు మతులుఅంద చేయడంజరిగింది. ఈ కార్యక్ర మంలో హై స్కూల్ పీడీలు పి.గిరిజ, మధు , సరస్వతి గీత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం, కమలాపురం
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు రూరల్,
మైలవరం, పెద్దముడియం
**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, రాజుపాళెం

**మైదుకూరు నియోజకవర్గంలో**
మైదుకూరు ఆర్.సి. ఇన్‌చార్జి
ఖాజీపేట, బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు రూరల్, కలసపాడు,
కాసినాయన, పోరుమామిళ్ళ
**పులివెందుల నియోజకవర్గంలో**
సింహాద్రిపురం, వేంపల్లి రూరల్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి రూరల్, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
కలికిరి, గుర్రంకొండ, వాయల్పాడు,
పెద్దమండెం
**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి టౌన్,రామసముద్రం

**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
తంబళ్లపల్లి ఆర్.సి.ఇన్‌చార్జి
పిటియం, మొలకలచెరువు,
తంబళ్లపల్లె, బి.కొత్తకోట,
పెద్దమండెం, కురుబలకోట
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com

**ఇర్షాద్ బేగ్**
సెల్ : 76720 42522
8500425222


# ముద్దరంగప్పకు ఫ్రీడమ్ ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ విద్యా ప్రదాత సేవా పురస్కారం

**అమరాపురం సూరవాస్తవం :** అమరాపురం మండలం కే. శివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిమబిందువులు పుస్తకావిష్కరణ కార్యక్రమం శ్రీ సత్యసాయి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్ అధ్యక్షతన జరిగింది అనంత జిరసం ప్రధానకార్యదర్శి అక్షరమాలి సురేష్, డా. శివన్న, య.ఇ.ఓ.రంగప్ప ,యస్.శ్రీనివాసమూర్తి,కేశవ మూర్తి తదితరులు పాల్గొన్నారు. "హిమ బిందువులు" ఆవిష్కరణ అనంతరం హిమబిందువులు "పుస్తక రచయిత కవిరచయితముద్దరంగప్పకి హిమబిందువు పుస్తకానికి సత్యసాయి జిల్లా రచయితల సంఘం జాబిలి చాంద్ బాషా ఆధ్వర్యంలో అఖిల భారత షహీద్ టిప్పూ సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూక్ ఖాన్ అధ్యక్షతన ఫ్రీడమ్ ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ విద్యా ప్రదాత సేవా పురస్కారం అందజేశారు ఉమర్ ఫారూక్ ఖాన్ మాట్లాడుతూ హిమ బిందు వులు పుస్తకం రాయల పెద్ద బాల శిక్ష లా విజ్ఞానం వినయం విధేయత. విశ్వం పరిచయం చేసేలా ఉందని ఇలాంటి పుస్తకాలను విద్యార్థుల కు ఉప వాచకంలా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.



# విద్యార్థినీ, విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేత



**సిద్ధవటం సూర్యవాస్తవం :** సిద్ధవటం మండలంలోని జంగాలపల్లి పంచాయతీలోని వెలుగుపల్లె, జంగాలపల్లె ప్రాథమిక పాఠశాలలు, వంతాటిపల్లె పంచాయతీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వంతాటి పల్లె (మెయిన్) స్కూల్ నందలి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరంలో అవసరమైన అన్ని రకాల విద్యాసామాగ్రి అనగా పలకలు, నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్లులనుఉపాధ్యాయుడు డివిఎస్ ప్రసాద్ రెడ్డి వారి తండ్రి అయినటువంటి కీర్తిశేషులు ధూళ్ళ వెంకటసుబ్బారెడ్డి (రిటైర్డ్‌ఏఎస్ఐ)యొక్కజ్ఞాపకార్థంఉచితంగాపంపిణీచేశారు. ఈ కార్యక్ర మంలో సిద్ధవటం మండల విద్యాశాఖ అధికారి విలియం రాజు, వెలుగుపల్లి కి చెందిన కుప్పం సుబ్బారెడ్డి, మాచనూరు వెంకటసుబ్బారెడ్డి జంగాలపల్లికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, పల్లె వెంకటసుబ్బారెడ్డి లు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు హాజరయ్యి పిల్లలకు అందించడం జరిగింది.

# మాజీ ఎమ్మెల్యే రాజీనామాకు ఆమోదం

**పూతలపట్టు( సూర్య ,వాస్తవం):** వైసీపీ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఏపీ కాలుష్య నియంత్రణ మండలి పిసిబి సభ్యుడుగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో వైసిపి అధికారం కోల్పోవడంతో ఆయన తన పదవికి రాజీనామా చేశారు. దీనికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

# సేవ్ వాటర్- సేవ్ లైఫ్ అవగాహన ర్యాలీ



**పూతలపట్టు( సూర్యవాస్తవం):** పూతలపట్టు మండలం గొడుగు చింత పంచాయతీ జడ్పీ హైస్కూల్ లో గురువారం విద్యార్థిని విద్యార్థులకు సేవ్ వాటర్... సేవ్ లైఫ్ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఈ విశ్వంలో సమస్త జీవకోటికి నీరే ప్రాణ దారంనీరుఎక్కడుంటే ఆహ్లాదం వెల్లువిరుస్తుందన్నారు. పల్లె కైనా పట్నానికైనా నీరు ఎంతో అవసరమన్నారు. అభివృద్ధి విస్తరణ లో కూడా ఎంతో నీటి ప్రాధాన్యతఉందన్నారు. అలాగే గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీదేవి విద్యార్థుల దగ్గరనీరుపైస్లొగన్స్‌చెప్పించారు. పురవీధుల్లో తిరుగుతూ వర్షపు నీటిని ఒడిసి పట్టాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ సత్య ప్రభావతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ భాను ప్రసాద్, వేణు తన పల్లి పంచాయితీ కార్యదర్శి ఝాన్సీ, వెల్ఫేర్ అసిస్టెంట్ సత్య ప్రభావతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ భాను ప్రసాద్ ,గ్రామస్తులు ర్యాలీలో పాల్గొన్నారు.

# ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

## జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు

**నార్పల సూర్యవాస్తవం:** మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి జన్మదినం సందర్భంగా జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ సాయం చేసే గుణం కొందరికే ఉంటుందన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్‌గా నారా భువనేశ్వరి కొన్ని వేల కుటుంబాల జీవితాలలో వెలుగులునింపుతూ అండగా ఉంటూ తల్లి లాంటి ఆప్యాయతను చూపుతున్నారన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎర్రి నాగప్ప, టిడిపి నాయకులు పి ఎల్ లక్ష్మీనారాయణ, బొందలవాడ విజయ్, ఆలం నరేంద్ర, ప్రసాద్ నాయుడు, దుగుమర్రి హనుమంత రెడ్డి, నడిమింటి రాము, తలారి హరీష్, తుంపెర నాగేష్,తలారి మహేష్, గణేష్,చిట్ర నాగరాజు, మధు, నితిన్ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.



# మీ కోరిక మేరకు రైల్వే కోడూరును అభివృద్ధి ప్రథంలో నడిపిస్తా

## టిడిపి ఇన్చార్జి ముక్కరూపానంద రెడ్డి

**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం) :** రైల్వే కోడూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మీరే డిప్యూటీ సీఎం సారూ.. అంటూ ఉప ముఖ్యమంత్రి,జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి కింగ్ మేకర్ ముక్కా రూపనంద రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని ముక్కా రూపానంద రెడ్డి కలిసి నియోజకవర్గ అభివృద్ధి పై ప్రత్యేక చర్చకార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఐదు మండలాలలో గత ఎన్నికల సందర్భంగా ముఖ్యమైన అభివృద్ధి పనులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో చర్చించినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులు పెండింగ్లో ఉన్న బ్రిడ్జి పనులు తదితర వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మొదటగా రైల్వే కోడూరు పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ పూర్తిస్థాయిలో అభివృద్ధికి నోచుకోక ఎన్నో సంవత్సరాలుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా ఉందని రెండు రోజుల్లో ఆర్టీసీ బస్టాండ్ సందర్శించి దానికి సంబంధించిన బౌండరీస్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులతో చర్చించి, రైల్వే కోడూరు ఆర్టీసీ బస్టాండ్ ను ఆధునీకరణ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రైతులు సంబంధిత కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేసేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో ప్రజా సమస్యలు కోకొల్లలుగా



ఉన్నాయని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను అంచెలంచెలుగా పూర్తిచేసి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ముక్కా రూపానందరెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీసీఎం పవన్ కళ్యాణ్ రైల్వే కోడూరు వివిధ రకాలసమస్యలుగురించి వివరించారు. సమస్యలపై వారు ఇరువురు సానుకూలంగా స్పందించినట్లుముక్కారూపానందరెడ్డి తెలియజేశారు.